నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక
రంగారెడ్డి సంపుటి : 02 సంచిక: 49 పేజీలు: 4 వెల: 4/- మంగళవారం ● 10, సెప్టెంబర్ 2024 ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

సిఎం రేవంత్‌ను కలిసిన సిపి ఆనంద్

హైదరాబాద్, సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులైన సివి ఆనంద్ సిఎం రేవంత్ రెడ్డిని సోమవారం కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కలిశారు. బాధ్యతలు తీసుకునేముందు కలియడం విశేషం. ఇటీవలే ఆయన కమిషనర్‌గా నియమితులయ్యారు. ఇంతకాలం ఎసిబి డిజిగా ఉన్నారు. గతంలోనూ హైదరాబాద్ సిపిగా పని చేశారు.

బీసీ కమిషన్ చైర్మన్‌గా నిరంజన్ బాధ్యతలు

హైదరాబాద్, సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): బీసీ కమిషన్ చైర్మన్‌గా కాంగ్రెస్ సీనియర్ నేత నిరంజన్ బాధ్యతలు తీసుకున్నారు. అలాగే సభ్యులుగా రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మిలు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఖైరతాబాద్ లోని కమిషన్ కార్యాలయంలో జరిగిన ఈ పదవీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన, వీ హనుమంత రావు, బీసీ కమిషన్ అధికారులు హాజరయ్యారు.

అసెంబ్లీ కమిటీల ఏర్పాటు

- ◆ పిఎఎసి చైర్మన్‌గా అరికపూడి గాంధీ
- ◆ స్పీకర్ నిర్ణయంపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్,సెప్టెంబర్9(నమస్తే ఉదయం): శాసనసభకు సంబంధించి మూడు కమిటీలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సోమవారం ప్రకటించారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ పిఎసి చైర్మన్ గా అరికెపూడి గాంధీ, ఎస్టిమేషన్ కమిటీ చైర్మన్‌గా(అంచనాల కమిటీ) పద్మావతిరెడ్డి, పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా శంకరయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ చైర్మన్‌గా షాద్ నగర్ ఎమ్మెల్యే కే శంకరయ్యని నియమించారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి వి.నరసింహాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను తెలంగాణ శాసనసభ మొత్తంగా 3 ఆర్థిక కమిటీలను ఏర్పాటు చేసింది. అన్ని కమిటీల్లోనూ మొత్తం 12 మంది

మిగతా.. 2లో

హైదరాబాద్-నాగపూర్ మధ్యన

వందే భారత్

- ◆ 15న ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రారంభం
- ◆ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): తెలంగాణ గడ్డ నుంచి మరో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు పరుగులు పెట్టనుంది. సికింద్రాబాద్ -నాగ్‌పూర్ స్టేషన్ల మధ్య ఈ సెమి హైస్పీడ్ రైలు సర్వీసులందించేందుకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 15న ప్రధాని నరేంద్ర మోదీ వందే భారత్ రైలును వర్చువల్‌గా ప్రారంభిస్తారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సోమవారం అధికారికంగా వెల్లడించారు. ఇప్పటికే తెలంగాణ నుంచి పలు ప్రాంతాలకు నాలుగు వందే భారత్ రైళ్లు సేవలందిస్తుండగా.. ఐదో రైలు ఈ నెల 15నుంచి పరుగులు పెట్టబోతోందన్నారు. ఈ ఎక్స్‌ప్రెస్ రైలు రెండు నగరాల మధ్య 578 కి.మీల దూరాన్ని కేవలం ఏడు గంటల 15 నిమిషాల్లోనే పూర్తి చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

షెడ్యూల్ ప్రకారం.. ఈ రైలు నాగ్‌పూర్‌లో ఉదయం 5 గంటలకు బయల్దేరి.. మధ్యాహ్నం 12.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకోనుంది. తిరిగి మధ్యాహ్నం 1 గంటకు సికింద్రాబాద్‌లో బయల్దేరి.. రాత్రి 8.20గంటలకు నాగ్‌పూర్ చేరుకుంటుందని 'ఎక్స్'లో పేర్కొన్నారు. కాజీపేట, రామగుండం, బల్లార్షా, చంద్రాపూర్, సేవాగ్రామ్ స్టేషన్లలో ఈ రైలు ఆగుతుందని తెలిపారు.

పర్యావరణహితంగా గ్రీన్ ఫార్మాసిటీ

- ◆ సిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలి
- ◆ ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

హైదరాబాద్,సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): హైదరాబాద్ శివారులోని గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పర్యావరణహితంగా కాలుష్య రహితంగా ఉండేలా గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో సీఎంతో పాటు పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారి గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో ముచ్చర్ల ప్రాంతంలో ఇప్పటికే ఎంపిక చేసిన పరిసరాల్లో గ్రీన్ ఫార్మా సిటీని అద్భుతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు.

పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిశ్రమల అభివృద్ధి జరగాలన్నారు. అక్కడ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల నిర్మాణాలను వీలైనంత తొందరగా చేపట్టాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, వాటికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఉండాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని పనులు చేయాలని సూచించారు. గ్రీన్ ఫార్మా సిటీలో పెట్టుబడులకు ఇప్పటికే పేరొందిన ఫార్మా కంపెనీలు ముందుకు వస్తున్నాయని, త్వరలోనే ఆ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతామని సీఎం తెలిపారు. ఔషధాల తయారీ కంపెనీలు, బయోటెక్ అండ్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కొత్తగా నెలకొల్పే అత్యాధునిక గ్రీన్ ఫార్మా సిటీ సింగిల్ స్టాప్‌గా ఉండాలని అభిప్రాయపడ్డారు. యాంటీ బయాటిక్స్, ఫెర్మంటేషన్ ఉత్పత్తులు, సింథటిక్ డ్రగ్స్, రసాయనాలు, విటమిన్లు, వ్యాక్సిన్లు, డ్రగ్ ఫార్ములేషన్స్, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ

మిగతా.. 2లో

విమర్శలకే ప్రతిపక్షం పరిమితం

- ◆ నిర్మాతాత్మక పాత్ర విస్మరణ
- ◆ మండిపడ్డ పిసిసి చీఫ్ మహేశ్ కుమార్

హైదరాబాద్,సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): ప్రతిపక్షాలు ఏదో ఒకటి మాట్లాడాలి కాబట్టి విమర్శలు చేస్తున్నాయని టీపీసీసీ చీఫ్ బి.మహేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏడున్నర లక్షల కోట్ల అప్పు పెట్టి తమ చేతిలో

మిగతా.. 2లో

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై

అనర్హత వేటు

- ◆ పార్టీ మారిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి
- ◆ కాంగ్రెస్ ప్రభుత్వంలో తాము భాగస్వాములం కాము
- ◆ సిపిఐ కార్యదర్శి కూనంనేని సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,సెప్టెంబర్9(నమస్తే ఉదయం): పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి, క్రిమినల్ కేసులు పెట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుహైకోర్టు తీర్పుపై ఆయన స్పందించారు. కోర్టు తీర్పుకు అనుగుణంగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై స్పీకర్ వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రాజీనామా చేయకుండా పార్టీ మారితే ప్రజలను మోసం చేసినట్లుగా భావించాన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి వాటికి తావు ఉండకూడదన్నారు. తెలంగాణ హైకోర్టు తీర్పు

మిగతా.. 2లో

బీమా పాలసీలపై

జిఎస్టీ నిర్ణయం వాయిదా

- ◆ క్యాన్సర్ మందులపై జిఎస్టీ 5శాతానికి తగ్గింపు
- ◆ స్నాక్స్‌పై 18 శాతం నుంచి 12 శాతానికి కుదింపు
- ◆ జిఎస్టీ మండలి భేటీలో నిర్మలా సీతరామాన్ నిర్ణయం

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వాయిదా పడింది. నవంబర్‌లో జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర్ణయం వెలువడనుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో భేటీ అయిన 54వ జీఎస్టీ మండలి.. ఈ అంశంపై మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఇదే భేటీలో క్యాన్సర్ ఔషధాలపై, స్నాక్స్‌పై జీఎస్టీ తగ్గిస్తూ నిర్ణయం వెలువడింది. కౌన్సిల్ సమావేశం అనంతరం సమావేశం వివరాలను విలేకరుల సమావేశంలో మంత్రి వెల్లడించారు. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్న వేళ ఈ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే నిర్ణయం వెలువడుతుందని అందరూ ఆశించారు. దీనిపై సుదీర్ఘంగా చర్చించిన మండలి.. మంత్రుల బృందానికి ఆ బాధ్యతను అప్పగించింది. బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరి నేతృత్వంలో జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రుల బృందానికే ఈ బాధ్యతనూ కట్టబెట్టింది. కొంతమంది కొత్త సభ్యులు ఈ బృందంలో చేరతారని, అక్టోబర్ చివరి నాటికి నివేదిక సమర్పిస్తారని నిర్మలా సీతారామన్ తెలిపారు. దీనిపై నవంబర్‌లో జరిగే భేటీలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. క్యాన్సర్ ఔషధాలపై ప్రస్తుతం 12 శాతంగా ఉన్న జీఎస్టీ రేటును 5 శాతానికి తగ్గిస్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. స్నాక్స్‌పై 18 శాతం నుంచి 12 శాతానికి జీఎస్టీని తగ్గిస్తున్నట్లు మంత్రి తెలిపారు. 2026 మార్చి తర్వాత జీఎస్టీ పరిహార సెస్సు కొనసాగించాలా? వద్దా? అనే అంశంపైనా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ సందర్భంగా

పేర్కొన్నారు. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ, ఆన్‌లైన్ గేమింగ్‌పై జీఎస్టీ అంశాలపైనా చర్చించినట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినోల స్థితిగతులను సమావేశంలో ప్రదర్శించామన్నారు. 'క్యాసినో ఆదాయం 30శాతం పెరిగింది. ఆరోగ్య బీమాపై మంత్రుల బృందం అక్టోబర్ చివరి నాటికి నివేదికను సమర్పిస్తుంది. జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆరోగ్య బీమాపై జీఎస్టీని ఎత్తివేసే నిర్ణయం తీసుకోలేదు. ఆ నిర్ణయాన్ని ప్రస్తుతానికి వాయిదా వేశాం. ఆరోగ్య బీమాపై రేటును అంచనా వేయడానికి జీఎస్టీ కౌన్సిల్ మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసింది. మంత్రుల బృందం అక్టోబర్ చివరి నాటికి నివేదిక అందిస్తుందని నిర్మలా వెల్లడించారు. తీర్థయాత్రల కోసం హెలికాప్టర్ సేవల నిర్వహణపై పన్ను ఐదు శాతానికి తగ్గించాలని కౌన్సిల్ నిర్ణయించింది. ఉత్తరాఖండ్ మంత్రి ప్రేమ్ చంద్ అగర్వాల్ ఈ విషయాన్ని వెల్లడించారు. కేదార్‌నాథ్, బద్రీనాథ్ తదితర మతపరమైన తీర్థయాత్రలకు భక్తులను తీసుకెళ్లే హెలికాప్టర్ సేవలపై 18శాతం నుంచి 5శాతానికి పన్ను తగ్గించామన్నారు. వివిధ వర్గాల ప్రజలకు ఉపయోగపడేవిధంగా జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. దీంతోపాటు 2026 మార్చి తర్వాత జీఎస్టీ సెస్ కొనసాగింపుపై మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది.

మేడారం విపత్తుపై ఎన్ఆర్ఎస్సీ, వాతావరణ శాఖ

- ◆ క్లౌడ్ బరస్ట్ వల్లనే విపత్తు సంభవించిందన్న అటవీశాఖ

వరంగల్,సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): ములుగు జిల్లా మేడారం అడవుల్లో ఘోర విపత్తుపై ఎన్ఆర్ఎస్సీ, వాతావరణ శాఖ విచారణ చేపట్టింది. అడవుల్లో వాతావరణ పరిస్థితులను ఎన్ఆర్ఎస్సీ నమోదు చేసుకుంది. 2018 జనవరి 22న మేడారంలోని చిలకల గుట్టలో టోర్నడోలాంటి సుడిగాలి బీభత్సం సృష్టించింది. మేడారంలో అడవుల్లో టోర్నడోలా బీభత్సం వల్లే అడవులు ధ్వంసమైనట్టు అధికారులు నిర్ధారణకు వస్తున్నారు. అలాగే మేడారం అడవుల్లో ఘోర విపత్తుపై ప్రభుత్వానికి అటవీ రక్షణ ప్రధానాధికారి డోబ్రియాల్ని రెండు రోజుల క్రితం నివేదిక ఇచ్చారు. క్లౌడ్ బరస్ట్ వల్లే ఈ విపత్తు సంభవించిందని... మేఘాలు కిందకు వచ్చి బరస్ట్ కావడంతోనే చెట్లు నేలకూలాయని తెలిపారు. 3 కిలోమీటర్ల పొడవు, 2 కిలో మీటర్ల వెడల్పులో 204 హెక్టార్లలో 50వేల చెట్లు కూలాయన్నారు. క్లౌడ్ బరస్ట్ ఎందుకు జరిగిందో తెలుసుకోవాలని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ తెలియజేశామన్నారు. కూలిన చెట్లను వారంలోగా డిపోలకు తరలిస్తామన్నారు. మేడారం అడవుల్లో చెట్ల వేళ్లు లోతుగా లేవని... అందుకే వందల ఎకరాల్లో అడవి ధ్వంసమైందని ప్రభుత్వానికి పంపిన నివేదికలో పీసీసీఎఫ్ పేర్కొన్నారు. కాగా.. ఆగస్టు 31న ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అడవుల్లో సుమారు 50 వేల చెట్లు నేలమట్టమైన విషయం తెలిసిందే. 200 హెక్టార్లలో విస్తరించి ఉన్న ఈ అడవుల్లో

మిగతా.. 2లో

భారీ వర్షాలతో

తెలంగాణకు తీవ్ర నష్టం

- ◆ కూలిపోయిన, దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇండ్లు
- ◆ ప్రతి కుటుంబానికి రూ.16,500 ఆర్థిక సహాయం
- ◆ మృతుల కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లుతో పాటు రూ. 5 లక్షలు
- ◆ ముపునకు గురైన ప్రతి ఎకరానికి రూ. 10 వేల ఆర్థిక సహాయం
- ◆ తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
- ◆ యుద్ధప్రతిపాదికన తాత్కాలికంగా రహదారుల మరమత్తులు
- ◆ డాక్యుమెంట్స్ కొట్టుకుపోయాయని ఆందోళన చెందొద్దు
- ◆ ప్రతి పోలీసు స్టేషన్లో ఫిర్యాదుల కోసం ప్రత్యేక కౌంటర్
- ◆ భారీ వర్షాలు, వరదలపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం
- ◆ చివరి బాధితుని వరకు సహాయం అందిస్తాం
- ◆ రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్, సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): వరద ప్రభావిత ప్రాంతాలలో యుద్ధ ప్రతిపాదికన బాధితులకు సహాయం అందించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి అధికారులను

మిగతా.. 2లో

తెలంగాణకు నిధుల కేటాయింపులో వివక్ష

- ◆ నిధుల విభజనలో కొలమానాలు మారాలి
- ◆ 16వ ఆర్థిక సంఘం ముందు హరీష్ రావు వాదనలు

హైదరాబాద్,సెప్టెంబర్9(నమస్తే ఉదయం): అత్యధిక తలసరి ఆదాయం ఉన్న తెలంగాణకు అన్యాయం జరుగు తున్నదని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రాలకు నిధుల విభజనలో ప్రస్తుత కొలమానాలు మారాలని 16వ ఆర్థిక సంఘానికి సూచించినట్లు ఆయన తెలిపారు. కేంద్ర ఆర్థిక సంఘం చైర్మన్ బనగారియా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బృందం సోమవారం ప్రజాభవన్‌లో పలు రాజకీయ పార్టీలు, స్థానిక సంస్థలు, వ్యాపార వాణిజ్య సంస్థల ప్రతినిధులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ తరపున హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కేపీ వివేకానంద హాజరయ్యారు. తొలి రోజు 16వ ఆర్థిక సంఘం ముగిసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో

మిగతా.. 2లో

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా ఉందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజాస్వామికులపై ఉందన్నారు. ఇకపోతే ప్రభుత్వంలో సీపీఐ భాగస్వామ్యం కాదంటూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలసి పోటీ మాత్రమే చేశామని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల పదవిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించటానికి కాంగ్రెస్ ప్రభుత్వం భయపడుతోందన్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం అయితే సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించే వాళ్ళమని తెలిపారు. కేంద్రం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపొద్దని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో కేంద్రం రాష్ట్రానికి సహాయం చేయాలన్నారు. జాతీయ విపత్తు కింద తెలంగాణకు కేంద్రం 6వేల కోట్లు ఇవ్వాలని... కానీ తమ అంచనా ప్రకారం 10,000 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్లు కూలిపోయిన, దెబ్బతిన్న ఇళ్లకి, పంట నష్టానికి రూ.10వేలు సరిపోవన్నారు. నష్టపోయిన దానిలో కనీసం సగం అయిన ఇవ్వాలన్నారు. మావోయిస్టులు ఏమైనా రాక్షసులా? నక్సల్‌పై అమిత్ షాకు ఎందుకంత కక్ష అని ప్రశ్నించారు. మావోయిస్టులతో చర్చలు జరపాలన్నారు. మావోయిస్టుల విషయంలో కేంద్రం మాయలో పడి రాష్ట్ర ప్రభుత్వం తప్పులు చేయకూడదని హితవుపలికారు. సెప్టెంబర్ 11నుంచి 17వరకు రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జరుపుతామన్నారు. సెప్టెంబర్ 21వ తేదిన భారీ బహిరంగ సభ ఉంటుందని కూనంనేని సాంబశివరావు వెల్లడించారు.

మేడారం విపత్తుపై ఎన్ఆర్ఎస్సీ, వాతావరణ శాఖ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

పెద్దఎ త్తున గాలిదుమారం, సుడిగాలుల బీభత్సంతో మహావృక్షాలు సైతం చిగురుటాకుల్లా రాలిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నెల 1న పరిశీలనకు వెళ్లిన అధికారులు.. ఈ దృశ్యాలను చూసి, షాక్‌కు గురయ్యారు. అయితే.. టోర్నడోల్లాంటి బలమైన సుడిగాలులే ఈ స్థాయిలో చెట్లను కూల్చివేస్తాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. 'టోర్నడోలు ఒక స్పష్టమైన మార్గంలో వెళ్తాయి. కుప్పకూలిన చెట్లు కూడా ఒకవైపే పడి ఉన్నాయి. భారీ వృక్షాలు కూడా నేలకొరగడాన్ని బట్టి.. కనీసం గంటకు 120 కిలోమీటర్ల వేగంతో వీచిన గాలులే దీనికి కారణమై ఉండొచ్చు' అని వివరించారు. అయితే 50 వేల చెట్లు ఒకేసారి నేలకొరగడంపై సమగ్ర విచారణ జరుపుతున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. ఈ ఘటనపై డీఎ?ఫవో రాహుల్ జావేద్ నేతృత్వంలోని బృందం ఉపగ్రహ డేటా, భారత వాతావరణ శాఖ(ఐఎండీ), నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌తో కలిసి పరిశీలన జరుపుతోంది. మంగళవారం ఆయన.. సీసీఎఫ్ ప్రభాకర్‌తో కలిసి తాడ్వాయ్–మేడారం అడవుల్లో నేలమట్టమైన చెట్లను పరిశీలించారు.

తెలంగాణకు నిధుల కేటాయింపులో వివక్ష

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. 16వ ఆర్థిక సంఘానికి బీఆర్ఎస్ తరపున పలు ప్రతిపాదనలు చేసినట్లు హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రాలకు నిధుల విభజనలో ప్రస్తుత కొలమానాలు మారాలని సూచించామని అన్నారు. బాగున్న రాష్ట్రానికి తక్కువ నిధులు వచ్చేలా ప్రస్తుత విధానం ఉంది. మంచి పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోంది. అత్యధిక తలసరి ఆదాయం ఉన్న తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. బాగా పని చేస్తున్న రాష్ట్రాన్ని ప్రోత్సహించే విధానాలు ఉండాలి. పన్నుల వాటా కేటాయింపులో కేంద్రం పాటిస్తున్న విధానాలు సరిగా లేవు. పట్టణీకరణ పెరుగుతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు నష్టం జరుగుతోంది. తెలంగాణలో ఎత్తిపోతల పథకాలు మాత్రమే సాధ్యమవుతాయి. ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం తప్పకుండా నిధులు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పన్నుల వాటా కేటాయింపులో కేంద్రం పాటిస్తున్న విధానాలు సరిగా లేవన్నారు. ఇంటింటికి నీరు కోసం కేంద్రం హర్ ఘర్ జల్ పథకాన్ని తీసుకొచ్చింది. కానీ, దాన్ని రాష్ట్రంలో మిషన్ భగీరథ రూపంలో గతంలోనే అమలు చేశాం. మిషన్ భగీరథ పథకానికి నిధులు ఇవ్వాలని నీతి ఆయోగ్ చెప్పినా నిధులు ఇవ్వలేదు. 15వ ఆర్థిక సంఘం సూచనల్లో ఒక్కదాన్ని కూడా కేంద్రం పాటించలేదు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షపూరితంగా వ్యవహరి స్తోందని విమర్శించారు.

అసెంబ్లీ కమిటీల ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

చొప్పున సభ్యులు ఉండనున్నారు. ప్రతిపక్ష పార్టీ నేతకు పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి ఆ పదవి ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. అరికెపూడి గాంధీకి ఆ పదవి కట్టబెట్టడం హాస్యాస్పదమన్నారు. అయితే.. పీఏసీ పదవి కోసం బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్ నామినేషన్ వేసిన విషయం తెలిసిందే. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అధికార పార్టీ నేతను పీఏసీ చైర్మన్‌గా నియమించిందని హరీష్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన అరికెపూడి గాంధీకి పీఏసీ చైర్మన్ ఇవ్వడం దారుణం. పీఏసీ చైర్మన్ విషయంలో ప్రభుత్వ చర్య అప్రజాస్వామికం. నిత్యం రాజ్యాంగం చేతిలో పట్టుకునే రాహుల్ గాంధీ దీనిపై సమాధానం చెప్పాలి.

కేంద్రంలో పీఏసీ చైర్మన్ పదవి ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు ప్రశాంత్ రెడ్డి వేముల, గంగుల కమలాకర్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రామ్ రావు పవార్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి, భాను ప్రసాద్ రావు, ఎల్ రమణ, సత్యవతి రాథోడ్ నియామకం అయ్యారు.

పర్యావరణహితంగా గ్రీన్ ఫార్మాసిటీ

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పత్తులు, ప్రత్యేక రసాయనాలు, కాస్మోటిక్స్ తదితర సంబంధిత ఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు.

పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. పరిశోధన, శిక్షణ, నైపుణ్యాలకు అవసరమైన ప్రత్యేక విశ్వ విద్యాలయం ఉంటుందని అన్నారు. హెల్త్ కేర్, ఫార్మా రంగంలో ఉపాధి అవకా శాలు మెరుగుపరిచేలా అందులో కోర్సులు నిర్వహించాలని సూచించారు.

విమర్శలకే ప్రతిపక్షం పరిమితం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాన్ని పెట్టి పోయాడు కేసీఆర్ అంటూ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తుందని స్పష్టం చేశారు. తొమ్మిది నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. 'నాయకులకు.. కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నారు.. ప్రభుత్వం మనదే మరింతగా కష్టపడి పని చేయండని అంటూ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుస్తామన్నారు.

ప్రభుత్వాన్ని.. పార్టీని.. సమన్వయం చేసుకుంటూ ముందు వెళ్తామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ వెల్లడించారు. ఇూగా... సోమవారం ఉదయం కాంగ్రెస్ నేత మైనంపల్లి ఇంటికి టీపీసీసీ చీఫ్ వెళ్లారు. ఖమ్మం వరద బాధితులకు కాంగ్రెస్ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు సహాయం చేస్తున్నారు. ఈ సందర్భంగా నిత్యావసర సరుకుల వ్యాన్‌లను టీపీసీసీ చీఫ్ జెండా ఊపి ప్రారంభించారు. వరద బాధితులకు నిత్యావసర సరుకులను మైనంపల్లి పంపిణీ చేయనున్నారు. 50లక్షల రూపాయల విలువ చేసే సరుకులను ఖమ్మంకు పంపించారు. ఈ క్రమంలో మైనంపల్లి నివాసంలో జెండా ఊపి సరుకుల వ్యాన్‌లను మహేష్ కుమార్ ఖమ్మంకు పంపారు. 25 కేజీల బియ్యం బ్యాగ్‌తో పాటు 11 రకాల సరుకులను వెయ్యి కుటుంబాలకు పంపిణీ చేయనున్నారు.

గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

- రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్ ఆయా మండపాల నిర్వాహకులకు సూచించారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ బన్సీలాల్ నగర్ లో ని శ్రీ శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో నెలకొల్పిన విఘ్నేశ్వరుడిని ఏసిపి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రోలు దర్శించుకున్నారు. అనంతరం గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో భక్తులకు ఏసిపి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రోలు వడ్డించారు. ఈ ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, పాత్రికేయ మిత్రులు శ్రీనివాస సేవా సమితి కమిటీ సభ్యులు వెంకటేష్, సాయి కిరణ్, దినేష్, ఉదయ్, రాహుల్, సుజీత్, జగన్, శివ, కేశవ్, శ్రీశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బన్సీలాల్ నగర్ లో నెలకొల్పిన విఘ్నేశ్వరుడి వద్ద పూజలు చేస్తున్న ఏసిపి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో

అన్నదాన కార్యక్రమంలో భక్తులకు వడ్డిస్తున్న ఏసీపీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రో

ఎమ్మెల్యేల అనర్హత ఫిటీషన్‌లపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును

స్వాగతిస్తున్నాం: మాజీ మంత్రి సబితా రెడ్డి

ఎమ్మెల్యేల అనర్హత అప్లికేషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామ్య విధానాలకు చెంప పెట్టు : పట్టోళ్ళ కార్తిక్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురై ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం తథ్యం అని మాజీ మంత్రి సబితా రెడ్డి అన్నారు. సోమవారం బాబుల్ రెడ్డి నగర్ కు చెందిన నాయకులు మర్యాదపూర్వకంగా సబితా రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ...

అనర్హత కారణంగా ఉప ఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో బీ ఆర్ ఎస్ గెలుపు తథ్యం ఉన్నారు. బిఆర్ఎస్ యువ నేత కార్తీక్ మాట్లాడుతూ..

రాజేంద్రనగర్‌లో బై ఎలక్షన్‌లో గులాబీ జెండా జండా ఎగురుతుందన్నారు రాజేంద్రనగర్ గడ్డపై పట్టోళ్ళకార్తీక్‌ని ఎమ్మెల్యేగా గెలుపించుకొని తీరుతంమని మైలార్ దేవ్‌పల్లి డివిజన్ నాయకులు ఎస్ వెంకటేష్, సోమా శ్రీనివాసు గుప్తాలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో జంట నగరాల హైదరాబాద్ పాలమూరు (HPKS) కురువ సంఘం అధ్యక్షులు బీఆర్ఎస్ నాయకులు ఎస్ వెంకటేష్ మాజీ కౌన్సిలర్ సోమ శ్రీనివాస్ గుప్తా రాము యాదవ్ , అక్కెమ్ రఘు యాదవ్ ,బండ్ల రాజేష్ భగవాన్ దాస్,, ఉప్పల్ శీను, కొంపల్లి జగదీష్ ,కార్తీక్ ముదిరాజ్ ,అరుణ్ ముదిరాజ్ ,సోమ సందీప్ గుప్తా, కిషోర్, రవి ముదిరాజ్ ,శివ రాయుడు, రామకృష్ణ, రాజ్ కుమార్ ,పూజారి రవి ,ఆకుల శ్రీనివాస్, అంగత్ రిషి భాస్కర్, నవీన్ ముదిరాజ్, రెనాల్ట్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి సబితా రెడ్డికి పుష్పగుచ్చం అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

ప్రేమావతి పేట్ పెద్ద చెరువు కబ్జా నుండి కాపాడాలి

ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ మండల పరిధిలోని ప్రేమావతి పేట్ పెద్ద చెరువు ను ప్రెస్టేజ్ కంపెనీ పూడ్చి అపార్ట్మెంట్ లు,విల్లాలు నిర్మిస్తుందని ఎఫ్ పి ఎల్, బఫర్ జోన్లలో నిర్మిస్తున్న ఈ నిర్మాణాలపై రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని

రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... రాజేంద్రనగర్ మండల పరిధిలోని ప్రేమావతి పేట్ పెద్ద చెరువు నేషనల్ హైవేకు అనుకొని ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి తీసుకురావడం జరిగింది అప్పుడు ఉన్న అధికారులు ఈ చెరువుని ఎక్కడ కూడ ధరణిలో కనిపించకుండా చేశారని ఆరోపించారు.

పెద్ద చెరువు సర్వే నెంబర్స్:

81,82,83,84,85,87,88,89,90,239లలో మొత్తం ఎఫ్ టి ఎల్ లో ఉందని, చెరువుకు ఆనుకొని ఉన్న సర్వే నెంబర్స్: 41,42,43,44,65,78,86,91,330,లలో 30 మీటర్ల వరకు బఫర్ జోన్ లోకి వస్తాయన్నారు.



హైడ్రా, ఇరిగేషన్, రెవిన్యూ, మున్సిపల్, అధికారులు మాత్రం ఈ చెరువు లో జరుగుతున్న నిర్మాణాల పట్ల పట్టించుకోవడం లేదన్నారు. పక్కనే పెద్ద పెద్ద అపార్ట్మెంట్లు కొత్తగా ఒక బడా సంస్థ నిర్మాణాలు నిర్వఇస్తున్నారు. 2021 సంవత్సరంలో అప్పచెరువు తెగి నీళ్లన్నీ ఈ యొక్క చెరువులోకి రావడం జరిగింది. అప్పుడు నిండుకుండలాగా ఉన్న చెరువుని మట్టి పోసి పెద్ద పెద్ద అపార్ట్మెంట్లను కట్టడానికి నిర్మాణం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు ని సర్వే చేసి ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ గుర్తించాలన్నారు. బఫర్ జోన్ లో కటే భవనాలను అపాలని అధికారులను కోరారు.

భారీ వర్షాలతో తెలంగాణకు తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. బాధితులకు ఈ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి బాధితుని వరకు సహాయం అందిస్తామని ప్రకటించారు. భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని 33 జిల్లాలను వర్షాప్రభావిత జిల్లాలుగా ప్రకటించామని తెలిపారు.తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రిసలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్, వ్యవసాయ, పంచాయితీరాజ్, విద్యుత్, విద్య, రోడ్లు, హౌసింగ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఆయా శాఖలకు సంబంధించి ఎంత నష్టం జరిగింది, ఎన్ని నిధులు కావల్సిన అంశాలపై పకడ్బంధిగా అంచనా వేయాలని సూచించారు. కేంద్రానికి ప్రతిపాదించే నివేదికలలో పొందుపరచవలసిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తయారు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వరద ప్రాంతాలలో ఎనుమరేషన్ కూడా పక్కాగా జరగాలని సూచించారు. ఆయా శాఖల పరంగా జరిగిన నష్టాన్ని ఈ సందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు. భారీ వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 33 మంది మృతి చెందారని ఇందులో ప్రధానంగా ఖమ్మంలో 6 మంది, కొత్తగూడెంలో 5 మంది, ములుగులో 4 మంది, కామారెడ్డిలో ముగ్గురు, వనపర్తిలో ముగ్గురు చనిపోయారని అధికారులు మంత్రికి వివరించారు. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని కూడా అందచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. వరదల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఇండ్లు పూర్తిగా పాక్షికంగా కూలిపోయాయి. వీటిని వెంటనే గుర్తించి బాధితులకు రూ. 5 లక్షల రూపాయలతో ఉచితంగా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందుకు సంబంధించి పక్రియను వెంటనే ప్రారంభించాలని సూచించారు. వర్షాలలో దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.16,500 చొప్పున సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేకుండా వరద సహాయం పూర్తిగా ఆలనైన్ ద్వారానే బాధితుల అక్కౌంట్లోకి జమ చేస్తున్నామని వెల్లడించారు. వరద సమయంలో గౌరవ ముఖ్య మంత్రి వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించినప్పుడు కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారని, అయితే జరిగిన నష్టాన్ని చూసి మానవతా దృక్పథంతో రూ.16,500కి పెంచినట్టు వెల్లడించారు. ఈ సహాయాన్ని ఈరోజు నుంచే బాధితులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం లక్షలాది ఎకరాల పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు మంత్రిగారికి తెలిపారు. వరద ముప్పుకు గురైన ప్రతి ఎకరానికి రూ.పదివేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. దాదాపు తెలంగాణ వ్యాప్తంగా 358 గ్రామాలు వరద ముప్పుకు గురి కాగా, దాదాపు 2 లక్షల మంది ప్రభావితం అయినట్లు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల కోసం 158 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముందస్తు చర్యల వల్ల 2,454 మందిని రక్షించామని తెలిపారు. 13,494 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. భారీ వర్షాలు, వరదలతో ఆర్/బి, పంచాయితీరాజ్ విభాగాలకు సంబంధించి వేలాది కిలోమీటర్ల రహదారులు దెబ్బ తిన్నాయని, గ్రామీణ మారుమూల ప్రాంతాలలో ఇప్పటికే తాత్కాలిక మరమత్తులు చేపట్టి కొన్ని రోడ్లను పునరుద్ధరించామని శాశ్వత ప్రతిపాదికన మరమత్తులు చేపట్టడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను రెండు మూడు రోజుల్లో తయారు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అలాగే మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన మరమత్తులను శాశ్వత ప్రతిపాదికన చేపట్టాలని సూచించారు. తాత్కాలిక మరమత్తులతో ఆశించిన ప్రయోజనం ఉండకపోవచ్చని మంత్రి అభిప్రాయపడ్డారు. అంగన్వాడీ, ప్రభుత్వ ఆసుపత్రులు, పాటశాలలు, ప్రాథమిక హెల్త్ సెంటర్లు పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న వివరాలను 24 గంటల్లో సచివాలయంలోని ఆయా విభాగాలకు పంపించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఃారీ వర్షాలు, వరదలకు చాలా ఇండ్లల్లోకి నీరు చేరి ఇంటి యజమాని భూ పత్రాలు, ఆస్తి పత్రాలు, కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డులతో పాటు విలువైన పత్రాలు తడిచిపోయాయి, కొట్టుకుపోయాయి. ఈ బాధితులందరూ స్థానికంగా ఉన్న పోలీసు స్టేషన్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి ఆ డూప్లికేట్ పత్రాలను అందిస్తారని ఈ విషయంలో బాధితులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తడిసిన ధాన్యాన్ని పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రతి గింజను కనీస మద్ధతు ధరకు కొనుగోలు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. వ్యర్థాలను ప్రభుత్వ భూముల్లో పోయడం వల్లనే సూర్యపేట, పాలేరుకు భారీగా నష్టం జరిగింది. ఆ వ్యర్థాలతో వరద నీరు పోవడానికి వీలు లేకుండా పోయింది. జరిగిన నష్టాన్ని ఆ ఏజెన్సీల నుంచే వసూలు చేయాలని మైనింగ్ అధికారులను ఆదేశించారు.

పొన్నం సత్తయ్య గౌడ్ స్మారక అవార్డు

చంద్రబోస్, మొగిలయ్య,కొమురమ్మలు ఎంపిక

హైదరాబాద్,సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): 2024 సంవత్సరానికి గాను పొన్నం సత్తయ్య గౌడ్ స్మారక అవార్డుకు ఆస్కార్ అవార్డు గ్రహీత, సినీగేయ రచయిత చంద్రబోస్.. బలగం సినిమా ఫేమ్ కొమురమ్మ, మొగిలియ్యలు ఎంపికయ్యారు. సెప్టెంబర్ 13న అనగా శుక్రవారం పొన్నం సత్తయ్య గౌడ్ వర్ధంతి సందర్భంగా రవీంద్రభారతి వేదికగా వీరికి అవార్డులు అందజేయనున్నారు. అవార్డు గ్రహీతలను రూ.51,000 చొప్పున నగదు బహుమతి, ప్రశంసాపత్రం, శాలువాతో సత్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరు కానున్నారు. తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి జ్ఞాపకార్థం పొన్నం సత్తయ్య గౌడ్ స్మారక అవార్డులు ప్రధానం చేస్తారు. సాహిత్య, కళారంగాల్లో విశేష ప్రతిభ కనపరిచిన వారిని జ్యలెడ పట్టి అవార్డులు అందజేస్తారు. ఇప్పటివరకూ ఈ అవార్డును రెండు సార్లు ప్రధానం చేయగా.. ప్రథమ ఏడాది రచయిత విభాగంలో నాళేశ్వరం శంకర్, కళాకారుల విభాగంలో ఒగ్గు కథ ధర్మయ్యలు అందుకున్నారు. అనంతరం రెండో ఏడాది రచయిత విభాగంలో నెలిమాల భాస్కర్, కళాకారుల విభాగంలో ప్రముఖ జానపద గాయని విమలక్క ఈ అవార్డును అందుకున్నారు.

జనరల్ న్యూస్ GENERAL NEWS
మంగళవారం ● 10, సెప్టెంబర్ 2024
నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

పత్తికుంటలో వినాయకుని నిమజ్జనం చేయడానికి కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు

మూడవరోజు పత్తికుంటలో వినాయకుల నిమజ్జనం

రాజేంద్రనగర్, సెప్టెంబర్9(నమస్తే ఉదయం): పత్తి కుంటలో వినాయక నిమజ్జనాలు సోమవారం జోరందుకున్నాయి. వినాయక విగ్రహాలు ప్రతిష్టించి మూడవరోజు కావస్తున్న సందర్భంగా భక్తులు తమ ఇండ్లలో ప్రతిష్టించుకున్న గణనాధులను నిమజ్జనం చేశారు. అందుకోసం జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, విద్యుత్, పోలీస్ తదితర శాఖల అధికారులు పత్తి కుంట చెరువు వద్ద అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ఒక క్రేన్ ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ లైట్లు , స్టేజి ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్య సిబ్బంది ని చెరువు వద్ద అందుబాటులో ఉంచారు.

అన్ని ఏర్పాట్లు చేసాం : డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పత్తికుంట, పల్లె చెరువు, మీరాలం చెరువు వద్ద వినాయకుల నిమజ్జనాలకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్ తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌కు శుభాకాంక్షలు తెలిపిన మున్నూరు కాపు రాష్ట్ర సంఘం నాయకులు

హైదరాబాద్, సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్‌గా జి నిరంజన్ నియమితులైన సందర్భంగా మున్నూరు కాపు సంఘము రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బీసీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ జి.నిరంజన్ అందజేస్తున్న మ్యాడం రామేశ్వరరావు

బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని టీపీసీసీ అధ్యక్షులుగా నియమించడం సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవం

- టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 9 (నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్ర నూతన టీపీసీసీ అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ... ఎన్ఎస్ యూఐ యూత్ కాంగ్రెస్, పీసీసీలో అనేక హోదాలలో పనిచేసి సుదీర్ఘ కాలంగా పార్టీకి విశేష సేవలు అందిస్తున్న యంగ్ డైనమిక్ లీడర్, ఎమ్మెల్సీ, బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ అని అన్నారు. పార్టీ పట్ల అంకితభావం అచంచలమైన విశ్వాసంతో నిజమైన కార్యకర్తలకు అండగా ఉంటూ, పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో వ్యవహరిస్తూ, కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవంలో తనవంతు పాత్ర పోషించిన నాయకుడుగా ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర 4వ టీపీసీసీ అధ్యక్షులుగా నియమితులైనందుకు అభినందనలు తెలియచేసారు. మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సన్మానిస్తున్న డాక్టర్ సత్యం

పార్టీ సభ్యత్వాన్ని భారీ ఎత్తునచేపట్టాలి: ఎంపీ డీకే అరుణ

మహబూబ్ నగర్,సెప్టెంబర్9(నమస్తే ఉదయం): పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపట్టి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మహబూబ్ నగర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పై నిర్వహించిన సమావేశానికి పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ, మాజీ ఎమ్మెల్యే రామ చంద్రా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి , రాష్ట్ర నాయకులు ఎగ్గని నరసింహులు గారు, రమేష్ గౌడ్ ,నాగేశ్వర్ రెడ్డి నియోజకవర్గ నాయకులు మండల అధ్యక్షులుబిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పాలమూరు ఎంపీ డికే అరుణ

భావన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీం లను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించొద్దు

కొత్తకోట,సెప్టెంబర్ 9 (నమస్తే ఉదయం): తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద, సహజ మరణం, శాశ్వత,పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వము ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం తన బాధ్యతనుండి తప్పుకోవాలని నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ అన్నారు. సోమవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం కార్మికులు తాసిల్దారు కార్యాలయము ముందు ధర్నా నిర్వహించి తాసిల్దార్ వెంకటేశ్వర్లకు వినతి ఈ సందర్భంగా సిఐటియు ప్రతినిధులు మాట్లాడుతూ... ప్రభుత్వం ద్వారా నడుస్తున్న వెల్ఫేర్ బోర్డు నిధులు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం ద్వారా భావన నిర్మాణ కార్మికులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. 1996 భావన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం నిబంధన ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించి వారి ఆమోదంతోనే బోర్డు నిధులను ఖర్చు చేయాలి కానీ నిబంధనలకు విరుద్ధంగా అడ్వైజర్ కమిటీని నియమించకుండా గత టిఆర్ఎస్ ప్రభుత్వం తన ఇష్టాసారంగా ఒక వెయ్యి ఐదు కోట్లు సివిల్ సప్లై శాఖకు 500, కోట్లు బీసీ సబ్ ప్లాన్ కు సి ఎస్ సి వైద్య పరీక్షల పేరుతో 300,కోట్లు ఐటిఐ పేరుతో 325, కోట్లు ఆయుష్మాన్ భారత్ కు 92,కోట్లు మొత్తం 2000,కోట్లకు పైగా నిబంధనలకు విరుద్ధంగా దుబార ఖర్చు చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తాం పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తామని అధికారంలోకి వచ్చి అధిక సంఖ్యకులు బడుగు వర్గాలున్న నిరుపేదలైన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం అన్యాయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని భావన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని వెల్ఫేర్ బోర్డు ద్వారా ప్రభుత్వమే నిర్వహించాలనికోరారు.

ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కే వెంకటయ్య,టౌన్ అధ్యక్షులు గొల్ల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి కురుమూర్తి, లక్ష్మన్న, కురుమన్న, డి రాములు,సి రమేష్, జయ రాములు, వెంకటేష్, మేదరి కురుమూర్తి,అంజి,ఎస్ నారాయణ,ఎన్ ఆంజనేయులు,జె బాలయ్య,సి.రాజు, పి.నరేందర్, కురుమూర్తి, కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.



తహసిల్దార్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రతినిధులు

ఎమ్మెల్యే జిఎంఆర్ తండ్రి స్వర్గీయ కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన కొత్తకోట మండల నాయకులు

ఎమ్మెల్యే జిఎంఆర్‌కు ప్రగాఢ సంతాపాన్ని తెలిపిన మాజీ సర్పంచ్ ఎం భీమ్ రెడ్డి

దేవరకద్ర(చిన్నచింతకుంట) సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తండ్రి స్వర్గీయ కృష్ణారెడ్డి ఇటీవల మరణించడంతో కొత్తకోట మండలం నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. సోమవారం చిన్నచింతకుంట మండలంలోని దమగ్నపూర్ గ్రామంలో స్వర్గీయ గవినోళ్ల కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మధుసూదన్ రెడ్డి ను పరామర్శించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ ను పరామర్శించిన వారిలో మాజీ మార్కెట్ చైర్మన్లు మూలమల్ల భీమ్ రెడ్డి , జున్ను వెంకటనారాయణ , మాజీ రైతు సంఘ సభ్యులు రవీందర్ రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ శంకర్ యాదవ్ , మదనాపురం మాజీ సర్పంచ్ వేమన , సీనియర్ నాయకులు వడ్డే రాములు, లిఫ్ట్ అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ భాస్కర్, వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, కొత్తకోట మండల కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి పి.రవీందర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు కదిరే సాయిలు యాదవ్, కానయాపల్లి గోకరన్న, దేవరకద్ర నియోజకవర్గ జిఎంఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే జిఎంఆర్ తండ్రి స్వర్గీయ కృష్ణారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి కొత్తకోట మండల కాంగ్రెస్ నాయకులు

స్వర్గీయ కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సీనియర్ నాయకులు ఎం భీమ్ రెడ్డి

గద్వాల జిల్లాలో సేవాలాల్ పదవ ఆవిర్భావ దినోత్సవం

గద్వాల, సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): జోగులాంబగద్వాల జిల్లా కేంద్రంలో సేవాలాల్ పదవ ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సేవలాల్ సేన రాష్ట్ర ఇంచార్జ్ మూడవత్ కృష్ణ నాయక్, సేవాలాల్ సేన సెంట్రల్ కమిటీ సభ్యుడు వెంకన్న పూజారి, కర్ణాటక స్టేట్ ఇంచార్జ్ ఎన్.నరసింహ నాయక్ సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు ఎల్ మునిప్పలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎం ధాన్య నాయక్, కే నరేందర్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కె హనుమ నాయక్ సేవాలాల్ సేన జోగులమ్మ గద్వాల జిల్లా జిల్లా అధ్యక్షులు ఎం రవి నాయక్, సేవాలాల్ సేన జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ఎల్ నరసింహ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.శంకర్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు ఎన్కృష్ణ నాయక్, కే వెంకటేష్ నాయక్, సేవాలాల్ సేన మాజీ ఉపాధ్యక్షులు గడ్డం రాములు నాయక్ మాజీ సర్పంచులు ఎం.వీరేష్ నాయక్, ఎన్ సేక్రు నాయక్ జిల్లా కార్యదర్శులు కే చిన్న భాస్కర్ నాయక్ ఎం శంకర్ నాయక్, మాజీ జిల్లా అధ్యక్షులు పాలెం శంకర్ నాయక్ యువసేన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శీను నాయక్ జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ హోటల్ రాములు నాయక్ ధర్మ జాగరణ సేన జిల్లా అధ్యక్షులు అమ్రేష్ పూజారి, ధర్మ జాగరణ సేన నాయకులుమోతిలాల్ పూజారి, చంద్రు పూజారి శ్రీ బాలు పూజారీ బీకు పూజారి, బాసు నాయక్ పూజారి సేవాలాల్ సేన నాయకులు టోపీ శంకర్ నాయక్, రాముడు నాయక్, భీముడు నాయక్ రవి నాయక్, గోవిందు నాయక్, మాజీఎంపిటిసి రాజు నాయక్, ఆనంద్ నాయక్, తిమ్మలు నాయక్ వివిధ తాండల నుంచి నాయకులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి సబితా రెడ్డికి పుష్పగుచ్చం అందజేస్తున్న బాబుల్ రెడ్డి నగర్ మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్, మాజీ మంత్రి సబితా రెడ్డిని కలిసిన మాజీ వార్డు కమిటీ సభ్యులు సోమా శ్రీనివాసు గుప్తా

రాజేంద్రనగర్‌లో పటిష్టమైన బిఆర్ఎస్ నాయకత్వాన్ని తయారు చేద్దాం: మాజీ మంత్రి సబితా రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో భారత్ రాష్ట్ర సమితికి పటిష్టమైన నాయకత్వాన్ని రూపొందిద్దామని తెలంగాణ తొలి విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం శాసన సభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్కు చెందిన మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్, మాజీ వార్డ్ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు సోమా శ్రీనివాస్ గుప్తల నేతృత్వంలో నగరంలోని శ్రీనగర్ కాలనీలో గల మాజీ మంత్రి సబితా రెడ్డి సగృహానికి వెళ్లి మాజీ మంత్రి సబితా రెడ్డి, బి ఆర్ ఎస్ యువ నేత కార్తీక్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా స్థానిక నాయకులు, యువకులు కలిశారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ నేత, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని అందుకోసం రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి స్థానిక సంస్థల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. బి ఆర్ ఎస్ యువనేత పి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకత్వం పటిష్టంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని 9 నెలలు గడుస్తున్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అందుకోసం రాష్ట్ర ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని మరోసారి కోరుకుంటున్నారన్నారు. ప్రతి బస్తి, ప్రతి గ్రామం ప్రతి వార్డులో పార్టీ నాయకత్వాన్ని పటిష్టపరిచేందుకు శక్తి వంచన లేకుండా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.

మాజీ మంత్రి సబితా రెడ్డిని కలిసిన వారిలో మైలార్ దేవ్ పల్లె డివిజన్ బిఆర్ఎస్ యువ నాయకులు అక్కెం రఘు యాదవ్, పార్టీ నాయకులు నోముల రాము యాదవ్, బండ రాజేష్ యాదవ్, జై భగవాన్ దాస్, కొంపల్లి జగదీష్, అరుణ్ ముదిరాజ్, కిషోర్, రవి ముదిరాజ్, సోమ సందీప్, కార్తీక్, ఆకుల శ్రీనివాస్, పూజారి రవి, బెల్లంపల్లి శీను, శివ కురుమ, నవీన్ ముదిరాజ్, అంగత్ భాయ్, రామకృష్ణ, రిషి, రెనాల్ట్, రాయుడు, రాజ్ కుమార్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

బిఆర్ఎస్ యువనేత కార్తీక్ రెడ్డిని కలిసిన బాబుల్ రెడ్డి నగర్ నాయకులు

పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండకల్ల ప్రభాకర్ రెడ్డి

నూతన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండకల్ల ప్రభాకర్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్ర పీసీసీ నూతన అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండకల్ల ప్రభాకర్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... మహేష్ కుమార్ గౌడ్ పార్టీలో సామాన్య కార్యకర్తగా చేరి పిసిసి అధ్యక్షుడిగా నియమించబడటం ఎంతో అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే అన్ని వర్గాల నాయకులు, ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.

తొలితరం తెలంగాణ ఉద్యమ నేత సామ యాదవ రెడ్డికి ఘనంగా నివాళులు

స్వర్గీయ యాదవ రెడ్డి విగ్రహానికి నివాళులర్పించిన స్థానిక నాయకులు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): తొలితరం తెలంగాణ ఉద్యమ నేత సామ యాదవ రెడ్డి 47వ వర్ధంతిని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్‌పల్లిలో స్థానిక నాయకులు నిర్వహించారు. సోమవారం ఉప్పరపల్లి కోర్టు చివరిస్తాలో గల స్వర్గీయ యాదవ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు సామ భూపాల్ రెడ్డి , స్థానిక నాయకులు కొలను సుభాష్ రెడ్డి , సామా నవీన్ రెడ్డి, ఏ మధుసూదన్ రెడ్డి,ఎం కొమురయ్య , మ్యాదం రామేశ్వరరావు, బొక్క బాల్ రెడ్డి, మల్లారెడ్డి, రేస్ నరసింహారెడ్డి, కిట్టు ప్రభాకర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నరసింహారెడ్డి ,రవి, ప్రశాంత్ ,ఎస్ విజయ్ కుమార్ , జాలిగం చిత్తారి , సుధాకర్ రెడ్డి ,జయానంద్ రెడ్డి , ఉప్పర్ పల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉప్పర్‌పల్లి కోర్టు చౌరస్తాలో స్వర్గీయ యాదవ రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సీఎంఆర్ఎఫ్ పేదల వైద్యానికి ఎంతో దోహదం

- వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పల్లెపాగు ప్రశాంత్

కొత్తకోటలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కొత్తకోట, సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వైద్యం అందించేందుకు ఎంతో దోహదం చేస్తుందని మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ అన్నారు. సోమవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మదనాపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ ఆధ్వర్యంలో కొత్తకోట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ వార్డులలో లబ్ధిదారులకు వారి ఇంటి ఇంటికి తిరుగుతూ సీఎం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తకోట పట్టణ అధ్యక్షులు పోతులపల్లి శ్రీనివాసులు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎన్ జే బోయెజ్, కొత్తకోట మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ సభ్యులు జె ఎం మీషేక్, మండల కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జెసిబి రాములు,పిమోహన్ రెడ్డి, కదిరే సాయిలు యాదవ్, మధ్యమోని అంజన్న యాదవ్, కదిరే మహేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



ఎల్ఓసి అందజేస్తున్న మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పల్లె పాగు ప్రశాంత్

అన్యాయాన్ని ఎదిరించే వాడే..నాకు ఆరాధ్య దైవం అని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప కవి కాళోజి: మున్సిపల్ ఛైర్మన్ పొగాకు సుకేషని

మున్సిపల్ కార్యాలయంలో..ఘనంగా ప్రజా కవి కాళోజి జయంతి ఉత్సవాలు

కొత్తకోట, సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): అన్యాయాన్ని ఎదిరించే వాడే..నాకు ఆరాధ్య దైవం అని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప కవి కాళోజి నారాయణరావు అని కొత్తకోట మున్సిపల్ ఛైర్మన్ పొగాకు సుఖీషని విశ్వేశ్వర్ అన్నారు. సోమవారం కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో జరిగిన..ప్రజా కవి కాళోజి 111వ జయంతి ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ ఛైర్ పర్సన్ పోగాకు సుఖే షిని విశ్వశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్పర్సన్ పొగాకు సుఖేషిని విశ్వశ్వర్ మాట్లాడుతూ..అన్నం రాశులు ఒక చోట..ఆకలి మంటలు మరో చోట అంటూ ప్రపంచానికి చాటి చెప్పిన కాళోజి రచనలు మనకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రవీందర్,మున్సిపల్ కౌన్సిలర్లు కొండా రెడ్డి,రామ్మోహన్ రెడ్డి,చీర్ల నాగన్న సాగర్,తిరుపతయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పురపాలక సంఘ కార్యాలయం - కొత్తకోట
వనపర్తి జిల్లా
తేది: 06-09-2024

కాళోజి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ సుకేషని

అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్ల సమస్యలు పరిష్కరిస్తా..

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం): అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (సి.డి.పి.ఓ) స్వాతి ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కలిశారు.

ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు ప్రతి నెలా సమావేశం కోసం శాశ్వత భవన సముదాయాన్ని నిర్మించాలని, ఇప్పుడు తాత్కాలికంగా ప్రభుత్వ స్కూళ్ళలో సమావేశం నిర్వహిస్తున్నామని, సమావేశాలు ఉదయం నుండి సాయంత్రం వరకు జరగడంతో సరైన సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నామని, అంగన్వాడీ సెంటర్లలో కూడా సరైన టాయిలెట్స్ లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదని పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే కోరారు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ... అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్ల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, పక్కా భవనం నిర్మించేంత వరకు ప్రైవేటు ఫంక్షన్ హాల్లో సమావేశం ఏర్పాటు చేసుకుంటే దాని ఖర్చు తానే భరిస్తానని, అంగన్వాడీ సెంటర్లలో కూడా తనకున్న పరిచయాల ద్వారా దాతల సహకారంతో అంగన్వాడీ టీచర్లు, పిల్లల కోసం సరైన సదుపాయాలను ఏర్పాటు చేయిస్తానని,నియోజకవర్గంలోని 77 అంగన్వాడీ కేంద్రాలను తానే స్వయంగా పరిశీలించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సి.డి.పి. ఓ స్వాతి సూపర్వైజర్లు జయశీల,వింధ్యావాహిని అంగన్వాడీ టీచర్లు మీనాక్షి, రాణి,మమత,రాజ్యలక్ష్మి,శోభారాణి, రమాదేవి, విజయలక్ష్మి, సంధ్యా, భాగ్యరేఖ, వింధ్యా వాహిని తదితరులున్నారు.



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని సన్మానిస్తున్న అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు

ఖమ్మం వరద బాధితులకు అండగా నిలుద్దాం - మానవత్వాన్ని చాటుకుందాం

మైనంపల్లి సోషల్ సర్వీసు ఆర్గనైజేషన్ కృషి అమోఘమైంది:టీ.పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

మల్కాజిగిరి, సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం):

అకాల వర్షాలతో అతలాకుతలం అయిన ఖమ్మం ప్రజానీకాన్ని అన్ని విధాలుగా అందుకునేందుకు ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు రావాలని టీ.పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం మైనంపల్లి సోషల్ సర్విస్ ఆర్గనైజేషన్ అధ్వర్యంలో ఖమ్మం ప్రజల సహాయార్థం నిత్యావసర వస్తువులను అందించే కార్యక్రమాన్ని కొంపల్లిలోని మైనంపల్లి హన్మంతరావు నివాసంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ...అకాల వర్షాలతో ఖమ్మం ప్రజలు ఆస్తులతో పాటు అప్పులను పోగొట్టుకున్నారని ఇలాంటి కష్ట సమయంలో వారిని మానవత దృక్పథంతో ప్రజలందరూ అందుకునేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు శ్రీశైలం గౌడ్, నక్క ప్రభాకర్ గౌడ్ పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

కొండాపురం గ్రామంలో తాగునీటి ఎద్దడి

పట్టించుకోని అధికారులు

వ్యవసాయ బోర్లను ఆశ్రయిస్తున్న గ్రామస్థులు

గద్వాల(కేటిదొడ్డి), సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం):

కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామ పంచాయతీలో గత వారం రోజుల నుంచి తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. మిషన్ భగీరథ ద్వారా గ్రామానికి త్రాగునీటిని అందించేవారు. అయితే మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న త్రాగు నీటి సరఫరా కొన్ని వార్డులకు సరఫరా కాకపోవడంతో ప్రజలు దాహార్తి సమస్యను ఎదుర్కొంటున్నారు.

దీంతో గ్రామస్తులు తాగునీటి కోసం పనులు వదులుకుని వ్యవసాయ బోరుబావుల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకునే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగు నీటి సమస్యను పరిష్కరించడంలో అటు అధికారులు, ఇటు పాలకులు విఫలమవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

నల్లాల్లో నీళ్ల రాక కోసం బిందెలు పెట్టిన ప్రజలు, వ్యవసాయ బోరు నుండి తాగునీటిని తీసుకెళ్తున్న ప్రజలు

భవన నిర్మాణ కార్మికులందరికీ భీమ కార్డులు ఇవ్వాలి: కుర్మయ్య

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 9(నమస్తే ఉదయం):

భవన నిర్మాణ కార్మికుల అందరికీ ప్రభుత్వం భీమా కార్డులు అందజేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జి కుర్మయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు కార్యాలయంలో కాటేదాన్ ఏరియాలో నూతన కమిటీ ఏర్పాటు కోసం సమావేశం నిర్వహించారు .

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జి కుర్మయ్య,సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాజేంద్రనగర్ మండలం కన్వీనర్ జాజాల రుద్రకుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సందర్భంగా కురుమయ్య, రుద్ర కుమార్ లు మాట్లాడుతూ...

రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ ప్రాంతంలో రోజు కార్మికుల సంఖ్య ఎక్కువగా ఉందని,అందులో ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులకు సంబంధించి రాష్ట్రంలో ఉన్న లేబర్ అధికారులు స్పందించి అడ్డాల దగ్గర భవన నిర్మాణ కార్మికులందరికీ ఇన్సూరెన్స్ కార్డు వసతి కల్పించాలన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు నిరంతరం పర్మినెంట్ గా ఉండే విధంగా అడ్డాను లేబర్ అధికారులు ఏర్పాటు చేయాలి ప్రస్తుతానికి కాటేదాన్ స్వప్న థియేటర్ ముందు కార్మికులందరూ తమ పని కోసం నిలబడుతుంటే అక్కడ ఉన్న షాప, థియేటర్ యజమానులు ఇక్కడ నిలబడదని దుర్భాషలాడుతూ నెట్టి వేస్తున్నారన్నారు. ఈ ప్రాంతానికి సంబంధించిన ప్రభుత్వ అధికారులు కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో ఇండస్ట్రీ ఏరియా స్థలం కానీ ప్రభుత్వ స్థలం ఉన్న ప్రాంతంలో పర్మనెంట్ గా భవన నిర్మాణ కార్మికులకు షెడ్డు ఏర్పాటు చేసి బాత్రూం వసతి కల్పించి చుట్టుపక్కల ఉన్న షాప్ యజమానులతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పర్మనెంట్ అడ్డం ఏర్పాటు చేయాలి అలాగే అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్నటువంటి భవన నిర్మాణ కార్మిక ఇన్సూరెన్స్ లో లక్షల రూపాయల నిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమ బోర్డును ఎల్ఐసి సంస్థ కు ఇవ్వాలని ప్రయత్నం చేస్తుందని అరపించారు. ప్రభుత్వం ఈ నిర్ణయం ఉపసంహరించుకోవాలని ఈనెల 23వ తేదీన రంగారెడ్డి జిల్లా డిస్టిక్ లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం ఉంటుందని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మన సమస్యలు మన సంక్షేమ బోర్డులో మన రావాల్సిన స్కీములు ఇతర సమస్యలన్నీ పరిష్కరించేందుకు పోరాడి సాధించుకోవాలని విజ్ఞప్తి చేశారు .కాటేదాన్ అడ్డాకు నూతన కమిటీని...

కమిటీ అధ్యక్షులు సోమల నాయక్.

ఉపాధ్యక్షులుగా కేశవులు శేఖర్, కొండయ్య. జయన్న,

కార్యదర్శిగా జై మన్యం,

సహాయ కార్యదర్శిలు ప్రకాష్, నాగార్జున్‌లుగా

కోశాధికారులు బి.రవికుమార్, ఎం.నిరంజన్, కార్య నిర్వాణ అధికారులు బి రాములు , బి.లక్ష్మణ్, బి తిరుపతయ్య ,పి నర్సింహులు, కమిటీ సభ్యులు గా ఎన్నికయ్యారు.

హైదర్‌గూడలో కన్నుల పండువగా వినాయక నవరాత్రులు

రాజేంద్ర నగర్, సెప్టెంబర్9(నమస్తే ఉదయం):

హైదర్ గూడ బస్తీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు కనుల పండుగ జరుగుతున్నాయి. వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపంలో సోమవారం సాయంత్రం భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. భజనలు చేసి వినాయకుని కి తమ భక్తిని చాటుకున్నారు.

అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వందల సంఖ్యలో భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

లక్ష్మి రామ్ హారన్ అపార్ట్ మెంట్‌లో మహిళా భక్తుల బతుకమ్మ సంబరాలు :

హైదర్‌గూడ లక్ష్మీ రామ్ హారన్ అపార్ట్‌మెంట్‌లో ప్రతిష్టించిన వినాయకుని సన్నిధిలో మహిళా భక్తులు బతుకమ్మ ఆడి సంబరాలు చేసుకున్నారు.

హైదర్‌గూడ వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణనాదుని సన్నిధిలో అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

అత్తాపూర్ లక్ష్మి రామ్ హారన్ అపార్ట్‌మెంట్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బతుకమ్మ ఆడుతున్న మహిళా భక్తులు

Printed and Published MEKALA DAMODAR REDDY on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733